# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 12-06-2025** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పీ4 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.**
2. **రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 15వతేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నట్టు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడించారు.**
3. **అనకాపల్లి జిల్లాలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో హోంశాఖమంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు.**
4. **రాష్ట్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మౌలిక సదుపాయాల కల్పనను మరింత విస్తృతం చేస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.**
5. **అనకాపల్లి జిల్లాలోని పరవాడ ఫార్మా పరిశ్రమలో రసాయన విషవాయువుల కారణంగా ఇద్దరు కార్మికులు మృతి చెందారు.**

=========================

రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యం–పీ4 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. గుంటూరు జిల్లా ఉండవల్లిలో కూటమి ప్రభుత్వ ఏర్పడి ఏడాది అయిన సందర్భంగా సుపరిపాలనకు ఏడాది పేరుతో ఈరోజు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... అభివృద్ధి, సంక్షేమం ప్రాధాన్యంగా పరిపాలన జరుగుతోందన్నారు. ఆర్థిక అసమానతలు తగ్గించి మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ..

..వాయిస్...33 సెకన్లు

మరోవైపు.. తల్లికి వందనం పథకాన్ని 67 లక్షల మంది తల్లులకు వర్తింపచేయనున్నామని తెలిపారు. ఇందుకోసం పదివేల 91 కోట్ల రూపాయలను కేటాయించామన్నారు. అర్హుల జాబితాను గ్రామ, వార్డు సచివాలయ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచుతామని చెప్పారు. వీటిలో సమస్యలుంటే పిర్యాదుల స్వీకరణకు ఈనెల 26వ తేదీవరకు గడువు ఇచ్చామని తెలిపారు.

-------------------------

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఈరోజుతో ఏడాది పూర్తవుతున్న సందర్భంగా 'సుపరిపాలన స్వర్ణాంధ్రప్రదేశ్' పేరుతో ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తోంది. కృష్ణా జిల్లా పోరంకిలో జరిగే ఈ కార్యక్రమంలో ఈ ఏడాది కాలంలో ప్రభుత్వ పాలన, రాబోయే నాలుగేళ్ల లక్ష్యాలు వంటి అంశాలపై ప్రజలకు వివరించనున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి కె. పవన్‌కల్యాణ్‌తో పాటు రాష్ట్ర మంత్రులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

---------------------------

రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 15వతేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నట్టు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడించారు. తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి వారిని మంత్రి ఈ రోజు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను విజయవంతంగా పూర్తి చేసుకుందని చెప్పారు. తల్లికి వందనం కార్యక్రమం ఈరోజు నుంచి అమలు చేసస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థి తల్లి బ్యాంకు ఖాతాల్లో 15 వేల రూపాయలు జమ చేయనున్నామని తెలిపారు.

---------------------------

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర-2025 పేరుతో నెలరోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా తిరుపతి, అనకాపల్లి జిల్లాల్లో యోగా కార్యక్రమాలు ఈరోజు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్లు, స్థానిక అధికారులు, ప్రజలు పాల్గొని యోగాసనాలు వేశారు. అనకాపల్లి జిల్లాలోని అచ్యుతాపురం పారిశ్రామికవాడలో జరిగిన కార్యక్రమంలో హోంశాఖమంత్రి వంగలపూడి అనిత పాల్గొని .. మాట్లాడుతూ..

..వాయిస్... 32 సెకన్లు

---------------------------

మహిళల, మైనర్ బాలికల భద్రత కోసం రాష్ట్ర మహిళా కమిషన్ కృషి చేస్తోందని కమీషన్ చైర్ పర్సన్ ఆర్. శైలజ అన్నారు. అనంతపురం జిల్లాలో ఆమె ఈరోజు పాత్రికేయులతో మాట్లాడుతూ మహిళలు, మైనర్ బాలికల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపట్ల ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 181 ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మహిళలు, బాలికలు భద్రతపట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలియజేశారు.

---------------------------

రాష్ట్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు - పిహెచ్సిలలో మౌలిక సదుపాయాల కల్పనను మరింత విస్తృతం చేస్తున్నామని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మండలం సమిశ్రగూడెం గ్రామంలోని పిహెచ్సిలో 9 లక్షల 83 వేల రూపాయలతో నిర్మించిన ఆరు పడకల యూనిట్లను, అత్యవసర కోవిడ్ స్పందన కేంద్రాన్ని మంత్రి నిన్న ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

వాయిస్.. 27 సెకన్లు

---------------------------

గత దశాబ్ద కాలంలో భారత్ అనేక రంగాల్లో గణనీయమైన ప్రగతి సాధించింది. సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమం అనే అంశాల ఆధారంగా గత 11 సంవత్సరాలలో కీలక రంగాలలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై ప్రాంతీయ వార్తా విభాగం ప్రత్యేక కథనాలను అందిస్తోంది. ఇందులో భాగంగా మహిళా సాధికారతకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంస్కరణల గురించి ఈరోజు తెలుసుకుందాం.

వాయిస్ .. 45 సెకన్లు

---------------------------

ప్రమాద ఘటనల్లో గాయపడిన వారికి సకాలంలో రక్తం అందించేందుకు రక్తదానం ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రమాద ఘటనల్లో గాయపడి రక్తం అందక చనిపోయినవారి సంఖ్య నానాటికీ పెరుగుతోంది. రక్తదానంపై సరైన అవగాహన కలిగి ఉండటం అత్యంత అవశ్యం. రక్తదానం చేస్తే నీరసించిపోతామని, బలహీనపడిపోతామనేది అపోహ మాత్రమే. మూడు నెలలకోసారి రక్తదానం చేయడంతో శరీరానికి ఎన్నో ఉపయోగాలు ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

---------------------------

అనకాపల్లి జిల్లా, పరవాడ ఫార్మా పరిశ్రమలో గత అర్ధరాత్రి రసాయన విషవాయువులు పీల్చడంతో ఇద్దరు కార్మికులు మృతి చెందారు. రసాయన వ్యర్థాల నిర్వహణ కేంద్రం వద్ద స్థాయిలను తనిఖీ చేయడానికి వెళ్లిన కార్మికులు అక్కడ విడుదలైన విషవాయువులను పీల్చడంతో ఈ ప్రమాదం జరిగిందని పరవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జునరావు తెలిపారు. ఈ ప్రమాదంలో మరో కార్మికుడు షీలానగర్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. పరవాడ ఫార్మా ప్రమాద ఘటనపై కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

---------------------------

రాష్ట్రంలోని ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం అధికారి ఎమ్. వెంకటరావు ఆకాశవాణి ప్రాంతీయ వార్తా విభాగానికి వివరిస్తూ..

వాయిస్...25 సెకన్లు

=====================